నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

గురువారం 5 అక్టోబర్ 2023 | THURSDAY, OCTOBER 5, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES




# 31,12,283



## ఇదీ 13 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల సంఖ్య

- ఓటర్ల తుది జాబితా విడుదల
- ఉమ్మడి జిల్లాలో రికార్డు స్థాయి పెరుగుదల
- 2018తో పోలిస్తే ఈ సారి 3.24 లక్షలపైగా కొత్త ఓటర్లు
- అత్యధికంగా 'కరీంనగర్'లో 55వేలకుపైగా..
- రామగుండం, కరీంనగర్ మినహా 11 నియోజకవర్గాల్లో మహిళలే అధికం
- ఎన్నిక, ఎన్నికకకు అత్యధిక పెరుగుదల ఇదే

.. 2లో

ఉమ్మడి జిల్లాలో ఓటు చైతన్యం వెల్లివిరిసింది. 13 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఓటరు ప్రభంజనం కొనసాగింది. చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఓటర్ల సంఖ్య పెరిగింది. బుధవారం విడుదల చేసిన తుది జాబితా ప్రకారం చూస్తే ఎన్నికకూ ఎన్నికకు మధ్య అత్యధిక పెరుగుదల ఇదేనని స్పష్టమవుతున్నది. 2018 ఎన్నికల సమయంలో 27,87,549 మంది ఓటర్లుండగా, ఇప్పుడా సంఖ్య 31,12,283కు చేరింది. అప్పటికీ ఇప్పటికీ కొత్తగా 3,24,734 ఓట్లు పెరగ్గా, అత్యధికంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 55వేలకుపైగా నమోదైనట్లు తేలింది. కరీంనగర్, రామగుండం మినహా మిగిలిన 11 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నట్లు యంత్రాగం ప్రకటించింది.

-కరీంనగర్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

### చీరెల రంగు, డిజైన్లు మంచిగున్నయ్

తెలంగాణ అచ్చినకాన్నించి చూత్తున్నం. సీఎం కేసీఆర్ సారు ఆడబిడ్డలకు ఏదో ఒక రూపంలో అండగా ఉంటున్నడు. మంచి సదువు చెప్పిత్తండు. ఆరోగ్యం మంచిగుండాలని దవాఖాన్ల ఫ్రీగనే పరీక్షలు చేయిత్తండు. కంటి పరీక్షలు చేయించి కండ్లద్దాలు ఇచ్చిండు. పెండ్లిళ్లకు సాయపడ్తండు. పింఛన్లిత్తండు. ఇంకా ఎన్నో చేత్తండు. ఏటా బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలు కొత్తబట్టలు కట్టుకోవాలని మంచి చీరెలు పెడ్తండు. మంత్రి గంగుల కమలాకర్ సారు చేతుల మీదుగా నేను తీసుకున్న. చీరెల రంగులు, డిజైనర్లు బాగున్నయ్. షాపులలెక్క కొడ్తున్నయ్. పండుగకు ఇదే కట్టుకుంట. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా ఇట్ల చేయలె. అసలు ఆడోళ్లను ఏ మాత్రం పట్టించుకోలె. మా అందరికీ మేలు చేత్తున్న సీఎం కేసీఆర్‌కు మేమంతా అండగా ఉంటం. ఆ సారునే గెలిపించుకుంటం.

- బుచ్చవ్వ, కరీంనగర్



కరీంనగర్: ఆరెపల్లిలో బుచ్చవ్వకు బతుకమ్మ అందిస్తున్న మంత్రి గంగుల కమలాకర్

# బతుకమ్మ చీరెలు వచ్చినయ్



- ఉమ్మడి జిల్లాలో మొదలైన పంపిణీ ప్రక్రియ
- కరీంనగర్‌లో మంత్రి గంగుల, ధర్మారం మండలంలో మంత్రి కొప్పుల
- మిగతా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు..
- చీరెలను అందుకొని మురిసిపోయిన మహిళలు
- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు

బతుకమ్మ చీరెల జాతర మొదలైంది.. మొదటి రోజు పంపిణీ పండుగలా సాగింది.. ముఖ్యమంత్రి కేసీఆర్ పంపిన సారెను అందుకొని ఆడబిడ్డ మురిసిపోయింది.. చిరునవ్వుతో మెరిసిపోయింది.. బుధవారం కరీంనగర్‌లోని ఆరెపల్లిలో మంత్రి గంగుల కమలాకర్, ధర్మారం మండలం రచ్చపల్లిలో మంత్రి కొప్పుల ఈశ్వర్, హుజూరాబాద్‌లో మండలి విప్ పాడి కౌశిక్ రెడ్డి, గంగాధర మండలం కురిక్యాలలో సుంకె రవి శంకర్, మెట్‌పల్లితోపాటు కోరుట్లలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ రమణ, రామగిరి మండలంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, సుల్తానాబాద్ మండలంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, సిరిసిల్లలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ పంపిణీ చేయగా, ఆయాచోట్ల మహిళలు చీరలను అందుకొని సంబురపడ్డారు. చీరెల నాణ్యత, రంగులు, డిజైన్లు బాగున్నాయంటూ సంబురపడ్డారు.

- సుల్తానాబాద్/ రామగిరి/ ఓదెల అక్టోబర్ 4



ధర్మారం: ధర్మారంలో బతుకమ్మ చీరను పంపిణీ చేస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

..మధ్యపేజీలో



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్‌లో డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం ప్రొసీడింగ్ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

## ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

..IVలో

## గోరంటాలలో అధునాతన రైస్‌మిల్లు

- ₹3 30 కోట్లతో 4 టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు
- గంభీరావుపేట పీఏసీఎస్, నాబార్డు సౌజన్యంతో నిర్మాణం
- రాష్ట్రంలో మొట్ట మొదటి పైలట్ ప్రాజెక్టు
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

.. IVలో



శాతవాహన యూనివర్సిటీ సమీపంలో ఏర్పాటు చేసిన నైట్ ఫుడ్ బజార్

## నగరంలో నైట్‌ఫుడ్ బజార్లు

- శాతవాహన యూనివర్సిటీ వద్ద ఏర్పాటు
- నాలుగు వెజ్, నాలుగు నాన్‌వెజ్ స్టాళ్లు
- కరీంనగర్ బల్దియా ఆధ్వర్యంలో సిద్ధం
- నేడు మంత్రి గంగుల చేతులమీదుగా ప్రారంభం

.. IVలో

మహా నగరాల్లోనే మాత్రమే కనిపించే నైట్ ఫుడ్ బజార్లు ఇప్పుడు కరీంనగరంలోనూ వెలుస్తున్నాయి. శాతవాహన యూనివర్సిటీ వద్ద సకల సౌకర్యాలతో ఏర్పాటవుతున్నాయి. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నెలకొల్పిన ఈ మార్కెట్‌కు ఇటీవలే వేలం పూర్తికాగా, నేడు మంత్రి గంగుల కమలాకర్ చేతులమీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇక్కడ వెజ్, నాన్‌వెజ్ ప్రియుల కోసం ఏర్పాటు చేసిన ఎనిమిది స్టాళ్లు సాయంత్రం 6 నుంచి రాత్రి 12గంటల వరకు ఓపెన్ చేసి ఉండనున్నాయి. ఇవి నగరప్రజలతోపాటు రాత్రి పూట జర్నీలు చేసేవారికి ఎంతగానో ఉపయోగపడనున్నాయి.

- కరీంనగర్ కార్పొరేషన్, అక్టోబర్ 4